

హైదర్‌గూడలో కార్పొరేటర్ సంగీతాగౌరీశంకర్



దశాబ్ది ఉత్సవాల్లో ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ తదితరులు



బండ్లగూడ కార్పొరేషన్ కార్యాలయంలో మున్సిపల్ మేయర్ లతాప్రేమ్‌గౌడ్



బండ్లగూడలో బొర్రా జ్ఞానేశ్వర్‌ముదిరాజ్ తదితరులు



మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి

ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం

రాజేంద్రనగర్ జోన్ పరిధిలో తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలు ఘనంగా జరిగాయి. ఆదివారం దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలలు, చౌరస్తాల్లో సిబ్బంది, అధికారులు, ప్రజా ప్రతినిధులు జాతీయజెండాను ఆవిష్కరించారు. స్వరాష్ట్ర సాధనకోసం ప్రాణాలర్పించిన పోరాటయోధులకు నివాళులర్పించి, అమరవీరులను స్మరించుకున్నారు. వారి పోరాట స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని సూచించారు. ప్రత్యేక రాష్ట్ర సాధనకు కృషి చేసిన వివిధ పార్టీల నేతలకు పలువురు ప్రజా ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. – రాజేంద్రనగర్ జోన్ బృందం



జై తెలంగాణ నినాదాలతో ఇంద్రపాల్‌రెడ్డి తదితరులు



రవీంద్రభారతి పాఠశాలలో..



దశాబ్ది వేడుకల్లో కాంగ్రెస్ నేతలు



మణికొండలో చైర్మన్ నరేందర్ ఆధ్వర్యంలో..



జీహెచ్‌ఎంసీ కార్యాలయంలో..



ఉద్యాన విశ్వవిద్యాలయంలో..



విత్తనాభివృద్ధి సంస్థలో..



ఏఐటీయూసీ, సీపీఐ ఆధ్వర్యంలో..



ఉద్యమకారులను సత్కరించిన బీఆర్‌ఎస్ నేతలు



నార్సింగిలో జాతీయ జెండాను ఆవిష్కరించిన బీజేపీ నేతలు



నార్సింగిలో మున్సిపల్ చైర్‌పర్సన్ నాగపూర్ణశ్రీనివాస్ తదితరులు



నార్సింగి పోలీస్‌స్టేషన్‌లో ఉత్తమ సేవా పథకాలను అందించిన ఏసీపీ రమణగౌడ్



కాకతీయ టెక్నో స్కూల్లో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న డైరెక్టర్లు శ్రీనివాస్ రెడ్డి, నర్సింహారెడ్డి, ప్రిన్సిపాల్ సునీల్‌కుమార్



వ్యవసాయ విశ్వవిద్యాలయంలో..



జెండావిష్కరణలో పాల్గొన్న వివిధ పార్టీల నాయకులు

సైక్లింగ్‌తో ఆరోగ్యానికి ఎంతో మేలు

స్టార్ ఆస్పత్రుల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ గోపీచంద్‌మన్నం

రాయదుర్గం: అందరూ సైక్లింగ్, వాకింగ్ చేస్తే ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుందని స్టార్ ఆస్పత్రుల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ గోపీచంద్ మన్నం పేర్కొన్నారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని, ప్రపంచ సైకిల్ దినోత్సవాన్ని పురస్కరించుకొని పొగాకు వాడకం, ఆరోగ్యంపై అది కలిగించే దుష్పభావాలపై అవగాహన కల్పించేందుకు హైదరాబాద్ సైక్లిస్ట్ గ్రూప్, సమతా యువ సంఘంతో కలిసి స్టార్ ఆస్పత్రుల ఆధ్వర్యంలో నానక్‌రాంగూడ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని స్టార్ ఆస్పత్రి ఆవరణలో సైక్లింగ్ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. 200 మంది ఔత్సాహికులతో 25 కిలోమీటర్ల సైకిల్ రైడ్‌ను ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ ప్రాంతంలో నిర్వహించగా అందులో పాల్గొనగా సీనియర్ వైద్యులు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాలినడక, సైకిల్ తొక్కడానికి సురక్షితమైన మౌలిక సదుపాయాలను సృష్టించడం అత్యవసరమన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం కాలినకడ, సైక్లింగ్ కోసం సురక్షితమైన మౌలిక సదుపాయాలు కూడా ప్రధాన ఆరోగ్య సమానత్వాన్ని సాధించడానికి ఒక మార్గమన్నారు. తరచుగా ప్రైవేటు వాహనాలను కొనుగోలు చేయలేని పట్టణ ప్రాంతానికి చెందిన పేద, మధ్యతరగతి వర్గాల వారికి వాకింగ్ సైక్లింగ్ ఒక రకమైన రవాణా సౌకర్యాన్ని అందించగలవన్నారు. గుండెజబ్బులు, పక్షవాతం, కొన్ని రకాల కేన్సర్లు , మధుమేహం వంటి వ్యాధుల మరణాలను తగ్గించడమే కాకుండా మెరుగైన, చురుకైన రవాణాతో పాటు ఇది ఆరోగ్యకర మైందన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సైక్లిస్ట్ గ్రూప్ అసోసియేషన్ అధ్యక్షుడు రవీంద్రారెడ్డి, పలువురు వైద్యులు, అధికారులు, సిబ్బంది హైదరాబాద్ సైక్లిస్ట్ గ్రూపు ప్రతినిధులు, సమతా యువసంఘం సభ్యులు పాల్గొన్నారు.



సైకిల్‌రైడ్ కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభిస్తున్న గోపీచంద్‌మన్నం తదితరులు

జాతీయ పట్టు వస్త్ర ప్రదర్శన ప్రారంభం

బంజారాహిల్స్: గ్రామీణ హస్తకళా వికాస్ సమితి నేతృత్వంలో బంజారాహిల్స్ రోడ్డునెంబర్–12లోని కళింగ కల్చరల్ హాల్‌లో ఏర్పాటైన జాతీయ పట్టు వస్త్ర ప్రదర్శనను ఆదివారం టాలీవుడ్ వర్ధమాన నటి రాధిక రాయవరపు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో సిల్క్, హ్యాండ్‌లూమ్ వస్త్ర ఉత్పత్తులకు ఎంతో ప్రత్యేకత ఉందని, నేటికీ వాటిపై మక్కువ తగ్గలేదన్నారు. నేటి తరం యువత కూడా హ్యాండ్‌లూమ్ ఉత్పత్తులను ఆదరిస్తున్నారన్నారు. చేనేత కళాకారులు ఎంతో శ్రమకోర్చి రూపొందించే వస్త్ర ఉత్పత్తులను అందరూ ఆదరించినప్పుడే వారి కష్టానికి తగ్గ ఫలితం దక్కుతుందన్నారు. ప్రదర్శన నిర్వాహకులు జయేష్‌కుమార్ గుప్తా మాట్లాడుతూ ఈ నెల 9 వరకు కొనసాగనున్న ప్రదర్శనలో దేశంలోని 14 నగరాల నుంచి 50 వేల రకాల వస్త్ర ఉత్పత్తులను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.



జాతీయ పట్టు వస్త్ర ప్రదర్శనలో టాలీవుడ్ వర్ధమాన నటి రాధిక రాయవరపు..

బాడ్మింటన్‌లో క్రీడాకారుల ప్రతిభ

బండ్లగూడ : రంగారెడ్డిజిల్లా బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో బండ్లగూడకు చెందిన క్రీడాకారులు ఉత్తమ ప్రతిభకనబరిచారు. బుర్ర విఘ్నేష్‌గౌడ్, బొక్క వర్షిత్‌రెడ్డిలు ఉత్తమ ప్రతిభ కనబరిచి పతకాలను కైవసం చేసుకున్నారు. మే 30వ తేదీ నుంచి జూన్ 2 వరకు రంగారెడ్డిజిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొత్తపేట్‌లోని ఆర్ 3 బ్యాడ్మింటన్ ఎక్సలెన్స్ (గ్రీన్ అండ్‌రెడ్)లో ఈ బ్యాడ్మింటన్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో అండర్–19 విభాగంలో బుర్ర విఘ్నేష్‌గౌడ్, శ్రీవర్ధన్‌లు విజయం సాధించారు. ఈ సందర్భంగా ప్రతినిధులు వారిని పతకాలు, సర్టిఫికెట్లను ప్రదానం చేసి అభినందించారు. భవిష్యత్తులో మరింత ఉత్సాహంగా పాల్గొని ఉత్తమ ప్రతిభకనబరచాలని ఆకాంక్షించారు.



సర్టిఫికెట్లు, పతకాలతో విఘ్నేష్, వర్షిత్

ఇందిరాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం

అత్తాపూర్ : తెలంగాణ ప్రజల మనోభావాలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాగాంధీకి కృతజ్ఞతగా ఆ పార్టీ రుణం తీర్చుకునేందుకు సిద్ధంగా ఉన్నారని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మంగళారం గోవర్ధన్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అత్తాపూర్‌లోని మాజీ ప్రధాని దివంగత నేత ఇందిరాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం అయ్యేందుకు ఆమె చేసిన కృషిని అభినందించారు. అత్తాపూర్ డివిజన్ పార్టీ అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి తదితరులున్నారు.



సేవా కార్యక్రమాలను విస్తరిస్తాం

వీఆర్‌ఫర్‌యూ సంస్థ అధ్యక్షుడు బాపూజీ



సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న వీఆర్‌ఫర్‌యూ సభ్యులు

మణికొండ: మనకు ఉన్న దాంట్లో కొంత సమాజానికి, పేదలకు ఖర్చుచేసి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తే ఎంతో మానసిక తృప్తి కలుగుతుందని వీఆర్‌ఫర్‌యూ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు బాపూజీ అన్నారు. సంస్థ 7వ వార్షిక సర్వసభ్య సమావేశాన్ని ఆదివారం మణికొండలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపాలిటీ పరిధిలో ఉన్న నిరుపేదలను ఆదుకునేలా భవిష్యత్తులో కార్యక్రమాలను చేపడతామన్నారు. తమ సంస్థ ఎలాంటి విరాళాలు సేకరించకుండా సభ్యులే నిధులు వెచ్చించి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ప్రధాన కార్యదర్శి సీతారాందాస్, సభ్యులు రాంబాబు, రామసుబ్బయ్య, నాగబూషణం, ప్రదీప్‌రావు, కుమార్, సాంబశివరాలు, నాగేంద్రరావు, పీఎస్‌వీ కుమార్, కన్నయ్య పాల్గొన్నారు.

ప్రజలకు సౌకర్యాలు పెరగాలి



వట్టినాగులపల్లిలో ఆటోకేర్‌ను ప్రారంభించిన బండ ప్రకాశ్, ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ తదితరులు

మణికొండ: హైదరాబాద్ నగర శివారు గండిపేట మండలంలో నివసించేందుకు దేశవ్యాప్తంగా ప్రజలు వస్తున్నారని, వారికి అవసరమైన అన్ని రకాల సౌకర్యాలు స్థానికంగానే కల్పించాల్సిన అవసరం ఉందని శాసనమండలి డిప్యూటీ స్పీకర్ బండ ప్రకాశ్ అన్నారు. నార్సింగి మున్సిపాలిటీ, వట్టినాగులపల్లి ఔటర్ రింగ్ రోడ్డు సర్వీసు రోడ్డులో ఖానాపూర్‌కు చెందిన తలారి మాణిక్‌రాజ్ ఏర్పాటు చేసిన లక్ష్మీ ఆటోకేర్ గ్యారేజ్‌ను ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌తో కలిసి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గండిపేట మండల పరిధిలోని నార్సింగి, మణికొండ మున్సిపాలిటీలు శరవేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. గేటెడ్ కమ్యూనిటీలు, టవర్ నిర్మాణాలు ఎక్కువగా వస్తున్నాయన్నారు. ఇలాంటి చోట వారికి అవసరమైన వ్యాపార సంస్థలు, ఆస్పత్రులు, ఆటోకేర్ సంస్థలు రావాల్సిన అవసరం ఉందన్నారు. స్థానిక యువకులు ఇలాంటి వ్యాపారాలను ఏర్పాటు చేసుకుని తాము జీవనోపాధి పొందటంతో పాటు మరో 10 మందికి ఉద్యోగావకాశాలు కల్పించవచ్చన్నారు. మాజీ ఎంపీపీ తలారి మల్లేష్, బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

జోరందుకున్న బెట్టింగ్ !

రాజేంద్రనగర్ : లోక్‌సభ ఎగ్జిట్‌పోల్‌ను వివిధ సంస్థలు ప్రకటించడంతో రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు బెట్టింగ్‌లకు తెరలేపారు. ప్రధానంగా చేవెళ్ల పార్లమెంటులో తమ పార్టీ గెలుస్తుందంటూ.. బెట్టింగ్‌లకు సిద్ధమవుతున్నారు. శనివారం సాయంత్రం వివిధ సర్వే సంస్థలు ఎగ్జిట్‌పోల్‌ను ప్రకటించాయి. జాతీయ స్థాయితో పాటు రాష్ట్రంలో ఏయే పార్టీలు ఎన్ని సీట్లు గెలుస్తున్నాయోననే అంచనా వేస్తూ సర్వేను ప్రకటించారు. నియోజకవర్గంలో జాతీయ స్థాయిలో పార్టీల సీట్ల కంటే చేవెళ్ల పార్లమెంటులో తమ అభ్యర్థి గెలుస్తున్నాడంటూ.. బెట్టింగ్‌లను పెద్దఎత్తున కాస్తున్నారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో పాటు సామాన్య ప్రజలు సైతం పాల్గొంటున్నారు. గతంలో ఎన్నడూ లేనంతగా చేవెళ్ల పార్లమెంటులో పోటీ రసవత్తరంగా సాగింది. నువ్వా.. నేనా అన్న రీతిలో ప్రచారం నిర్వహించిన ప్రధాన పార్టీల అభ్యర్థులు అనంతరం ఓటర్లను పోలింగ్ కేంద్రాల వరకు తీసుకురావడంలో విజయవంతమయ్యారు. దీంతో చేవెళ్ల పార్లమెంటులో పోలింగ్ శాతం పెరిగింది. ఇది తమకే అనుకూలమంటూ ప్రస్తుతం బెట్టింగ్‌లకు పాల్పడుతున్నారు. వందల నుంచి లక్షల్లో ఈ బెట్టింగ్ సాగుతుంది. నిన్న మొన్నటి దాకా నిశబ్దంగా ఉన్న నాయకులు ఎగ్జిట్‌పోల్ రాగానే బెట్టింగ్‌లకు తెరలేపారు. ప్రస్తుతం 4న ఓట్ల లెక్కింపు ఉండటంతో తమ ముఖ్య అనుచరులతో సంప్రదింపులు జరిపి బెట్టింగ్‌లకు పాల్పడుతున్నారు.